ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -273 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 8 ఆగస్టు 2025

## చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు

# చేయడమే లక్ష్యం

ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం

ఉచిత విద్యుత్ పథకం' ద్వారా చేనేత కుటుంబాలకు లబ్ది

నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ సౌకర్యం..రూ.4,000కు పెంపు

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర సంక్షోభంలోకి చేనేత రంగం

చేనేత కళాకారులతో ముఖాముఖిలో చంద్రబాబు







**మంగళగిరి,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నేతన్న భరోసా కింద ఏడాదికి ఒక్కో చేనేత కుటుంబానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రకటించారు. గురువారం గుంటూరు జిల్లా, మంగళగిరిలో నిర్వ హించిన 11వ జాతీయ చేనేత దినోత్స వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేష్ సహకారంతో గతంలో ఏర్పా టైన వీవర్‌శాలను సందర్శిం చారు. అక్కడ చేనేత కళాకారులతో మిగతా2లో...

## రాజీ పడే ప్రసక్తే లేదు..

### ట్రంప్‌కు ప్రధాని మోడీ కౌంటర్



**న్యూఢిలీఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలపై ప్రధాని మోడీ స్పందించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని, భారత్ రాజీ పడే ప్రసక్తే లేదని మోడీ కౌంటర్ ఇచ్చారు. రష్యా ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై రెండుసార్లు అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## నకిలీ జీఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

### - మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు




**న్యూఢిల్లీ,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** రూ. 750 కోట్ల విలువైన 'నకిలీ' జీఎస్‌టి ఇన్వా యిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం మిగతా2లో...

## కళాకారుల సృజనాత్మకతకు

# ఆలంబన..చేనేత

చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్య మ భావనలకు, మన కళాకారుల సృజనాత్మక తకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా మిగతా2లో...

## సంస్కృతి, సంప్రదాయాలకు

# ప్రతీక చేనేతలు

అమరావతిలో హ్యాండ్లూమ్

మ్యూజియం ఏర్పాటు చేస్తా

వ్యవసాయం తర్వాత అధికంగా

ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ

మంగళగిరిలో 11వ జాతీయ

చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు

నేత కళాకారులకు

అండగా నిలుస్తామన్న లోకేశ్



**మంగళగిరిఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మిగతా2లో...



## గ్యాస్ సిలిండర్ పేలి

# ముగ్గురు మృతి..

- నలుగురికి తీవ్ర గాయాలు

**విశాఖపట్నం,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు మిగతా2లో...

## పేదలకు మెరుగైన వైద్యం

వేలకోట్లు ఖర్చుచేస్తున్నాం

చెక్కుల పంపిణీలో మంత్రి పార్థసారథి



**నూజివీడు,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేలకోట్లు కేటాయించిందని, అపత్కా లంలో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో పట్టణానికి చెందిన ఏడు కుటుంబాలకు గాను, రూ,6,08,832 లక్షలు,నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ,3,87,505.లక్షల, ఆగిరిపల్లి మిగతా2లో...

## రాష్ట్రంలో శాంతిభద్రతల

# వైఫల్యం

గవర్నర్ నజీబ్‌ను కలిసిన వైకాపా నేతలు


కడప జిల్లా ఘటనలు వివరించామన్న బొత్స



**విజయవాడ,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** కడప జిల్లాలో రెండు జడ్పీటీసీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతోన్న వేళ.. దాడులు వ్యవహారం కాకరేపుతోంది.. అయితే, రాజ్ భవన్‌లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులపై గవర్నర్ కి ఫిర్యాదు చేశారు.. గవర్నర్ ను కలిసి ఫిర్యాదు చేసినవారిలో శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు- సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాసరావు, ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఉన్నారు.. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యాలపై గవర్నర్ దృష్టికి తెచ్చాం.. పులివెందుల జెడ్పీటీసీ మిగతా2లో...

## వివేకా హత్య కేసుపై ఎస్పీతో సునీత భేటీ

నిందితుల బెయిల్ పిటిషన్ రద్దుపై చర్చ



2లో

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

- ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ
- నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు- , బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మిగతా2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# రాజీ పడే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఈక్రమంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ.. "మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం. భారత్ ఎప్పుడూ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడదు. సుంకాల పెంపుతో నష్టం జరుగుతుందని నాకు తెలుసు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. దేశంలోని రైతులు, మత్స్యకారుల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం" అని అన్నారు.

# నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

(మొదటి పేజీ తరువాయి)

ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

# వైసిపి నేతలపై పోలీస్ కేసు

**కడప,వఆగస్ట్ 07 (రిపబ్లిక్ న్యూస్)**వైసీపీ నేతలు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. అవినాష్ రెడ్డి, సతీష్ రెడ్డిలు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అనుమతి లేకుండా అధిక సంఖ్యలో కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారని ఎంపీడీవోకు కొంతమంది ఫిర్యాదు చేశారు. పులివెందులలో నిన్న జరిగిన ఘర్షణకు సంబంధించి తెలుగుదేశం వైసీపీ శ్రేణులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదయ్యాయి. టీ-డీపీకి చెందిన నలుగురు నేతలతో పాటు- మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. వైసీపీకి చెందిన ఇద్దరు నేతలతో పాటు- మరికొందరిపై పులివెందుల పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం నగరంలోని ఫిషింగ్ హార్బర్ ఏరియాలో గురువారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది.ఫిషింగ్ హార్బర్ ఏరియాలోని హిమాలయ బార్ దగ్గర గురువారం సాయంత్రం ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పేదలకు మెరుగైన వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

మండలంలో 12 మంది బాధిత కుటు-ంబాలకు, రూ,8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మంది బాధిత కుటుంబాలకు రూ,7,19,545.లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటు-ంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటు-ంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటు-ంబాలకు అందజేసిన మంత్రివర్యులు. పాల్గొన్న మంత్రి ఇటీ-వల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జి పెట్టు-కున్న 49మంది కుటుంబాలకు సుమారు, రూ:31లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చెసుకోవలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మం( కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసుపై ఎస్పీతో సునీత భేటీ

## • నిందితుల బెయిల్ పిటిషన్ రద్దుపై చర్చ

**కడప,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత దంపతులు కడప ఎస్పీ అశోక్‌కుమార్‌ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి సునీత, రాజశేఖర్‌రెడ్డి వివరించారు. సుప్రీంకోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశమయ్యారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడారు. జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తొస్తోంది. గొడ్డలిపోటుతో వివేకా పడి ఉంటే అప్పుడు గుండెపోటు అని చెప్పారు. గతంలో తెదేపా నేతలు చంపారని నమ్మబలికారు. పోలీసులను బెదిరించి క్రైమ్ సీన్‌ను తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు- సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాష్‌రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు. ఇప్పుడు జడ్పీటీసీ ఉప ఎన్నికల్లోనూ అదే జరుగుతోంది. మా బంధువు సురేశ్‌పై అవినాష్ అనుచరులు దాడి చేయించారనే అనుమానముంది. ఆరేళ్లుగా వివేకా హత్య కేసుపై పోరాడుతూనే ఉన్నా. ఇప్పటి వరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలని సునీత అన్నారు.

# చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కాసేపు ముచ్చటించారు. అనంతరం ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. చేనేతల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు-, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 'ఉచిత విద్యుత్ పథకం' ద్వారా రాష్ట్రంలో చేనేత మగ్గాలున్న 93 వేల కుటుంబాలకు, పవర్ లూమ్స్ ఉన్న 50 వేల కుటుబాలకు లబ్ధి చేకూరుతుంది. దీనికోసం ప్రభుత్వం ఏడాదికి రూ.190 కోట్లు- ఖర్చు అవుతుంది. నేతన్నలకు 50 ఏళ్లకే పింఛన్ మొదలుపెట్టింది టీ-డీపీనే. 92,724 కుటు-ంబాలకు లబ్ధి కలుగుతోంది. సామాజిక పింఛన్లు రూ.4,000కు పెంచడం ద్వారా ఏడాదికి రూ.546 కోట్లు- కేవలం వీవర్స్ పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు. చేనేత కళాకారులను చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భారతీయ శక్తి, సంస్కృతి, సాంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనత మన నేత కార్మికులదేనని ప్రసంశించారు. 'ఆరుగజాల చీర అగ్గిపెట్టె-లో పెట్టగలిగే నైపుణ్యం మన చేనేత కళాకారుల సొంతం. అన్నదాత అన్నంపెడితే... నేతన్న మనకు నాగరికత నేర్పాడు. మంగళగిరి, ధర్మవరం, వేంకటగిరి, ఉప్పాడ, పెదన, చీరాల, పొందూరు, మదనపల్లి, నందవరం, కోడుమూరు, ఎమ్మిగనూరు ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేకత. ఆనాడు పొందూరు ఖద్దరును గాంధీజీ మెచ్చితే... పెదన కళంకారీ ప్రపంచాన్నే ఆకట్టుకుంది. బ్రిటీష్ వారు మన నేతన్నలు నేసిన ఉత్పత్తులను ఇంగ్లండ్ తీసుకు వెళ్లి అక్కడ విక్రయించేవారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఖద్దరు వస్త్రాలు ధరించడం, నూలు వడకటం దేశభక్తికి నిదర్శనం' అని సీఎం వివరించారు. గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసిందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తనకు మొదట గుర్తొచ్చేది చేనేత కార్మికుల సంక్షేమమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిపోయింది. ఆప్కో ద్వారా చేసే ఉత్పత్తులను కొనుగోళ్లను నిలిపేశారు. 2019కి ముందు నూలు, రంగుపై ఇచ్చే సబ్సిడీని ఎత్తేశారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. రాబోయే నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లు- బీసీలకు ఖర్చుచేస్తాం. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకూ పోరాడతాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం నాడు అడుగడుగునా బీసీల ను అణగదొక్కిందని, అయినా ఆ ప్రభుత్వ బెదిరిం పులకు బీసీలు ఏమాత్రం బెదరలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన నందం సుబ్బయ్యను, పల్నాడులో తోట చంద్రయ్యను కిరాతకంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ దుర్మార్గాలకు భయపడని బీసీల కోసం నా చివరి శ్వాస వరకు పనిచేస్తా. రాష్ట్ర టీ-డీపీ అధ్యక్ష పదవి, స్పీకర్ పదవి సహా పలు కీలక శాఖల మంత్రి పదవులను బీసీలకే ఇచ్చాం.' అని సీఎం అన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరిలో ఏర్పాటు- చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు- రుణాలు ఇచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం. చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు- ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగు తుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పా టు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నా యి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య గారిని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ గారిని టీటీడీ బోర్డు మెంబర్‌గా, చిల్లపల్లి శ్రీనివాసరావు గారిని ఏపీఎస్ఎమ్ఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని పద్మశాలీలకు తెలియ జేస్తున్నానని అన్నారు. చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య విగ్రహాన్ని కూడా ఏర్పాటు-చేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారు చేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు కి అందజే శారు. బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచు మర్తి అనూరాధ, టీ-డీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీ-డీపీ గుంటూరు పార్లమెం ట్ ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడి ఘటనలను వివరించాం.. రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేసి మట్టుపెట్టే ప్రయత్నం చేశారు.. గతంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా జరిగాయా..? అని ప్రశ్నించారు.. అయితే, దాడులకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరాం అన్నారు.. గ్రామంలో పోలీసులు ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లే దాడి జరిగిందన్నారు.. కర్నూలు డీఐజీ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడిన భాష చూస్తుంటే పోలీసులు ఎలా ఉన్నారో అర్థం అవుతుం దన్న ఆయన.. రాష్ట్రంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలి.. నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించాలని కోరాం.. గవర్నర్ అన్ని విషయాలు విని సానుకూల ంగా స్పందించారని తెలిపారు. ఎన్నికల జరిగిన పలు పరిణామాలు ఇప్పటికీ ఎన్నికల కమిషన్‌కి కూడా ఫిర్యాదు చేశాం.. రాష్ట్రంలో ఎక్కడా పోలీసుల పర్యవేక్షణ లేదు అన్నారు బొత్స.. డీఐజీ మాట్లాడిన మాటలకు నిజంగా పోలీస్ సంఘం రియాక్ట్ అవ్వాలి.. అధికారం ఎప్పుడు ఒకే రకంగా ఉండాలి.. పగలు, రాత్రి ఉన్నట్లే అధికారం కూడా మారుతూ ఉంటు-ంది.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. మా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై విచక్షణా రహితంగా దాడి చేయటం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. ఇలా చేస్తే వైసీపీ చేతులు ముడుచుకుని కూర్చుంటుంది అనుకుంటు-న్నారా..? వాళ్లవైపు నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదంటే కూటమి వాళ్లు చేసినట్లు- ఒప్పుకున్నట్లే కదా..? అని నిలదీశారు.. జడ్పీటీ-సీ ఎన్నికలు బాయ్ కాట్ చేసే పనైతే నామినేషన్లు ఎందు కు వేస్తాం..? ఏం జరిగిందని అందరూ చూసారు.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి పనులు తగదు.. లాస్ట్ ఎన్నికల్లో ఈవీఎంలు మేనేజ్ చేసుకుని గెలిచారు కదా..? ఇప్పుడు ఎన్నికల్లో నిజాయితీగా గెలవాలని సవాల్ చేశారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ..

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు.ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# పులవెందుల రౌడీయిజం పెరిగింది

## తిరుపతి ఘటనపై చర్యలకు మంత్రి అనగాని ఆదేశం

**అమావతి,ఆగస్ట్ 07 ఆంధ్ర ప్రగతి** పులివెందుల ప్రజలు రౌడీయిజం మాకు వద్దని కూటమి ప్రభుత్వం వైపు నడుస్తు న్నారని మంత్రి అనగాని అన్నారు. ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించామన్నారు. బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నేతలు పవన్ అనే యువకుడిని దారుణంగా కొట్టారు.. గతంలో కూడా డాక్టర్ సుధాకర్, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు అని ఆరోపించారు. దాడి చేసినా వైసీపీ నేతలు అనిల్ రెడ్డి, జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దాకున్నారు.. భూమన ఇంట్లో ఉంటే వారిని పోలీసులు అరెస్టు చేశారు అని మంత్రి అనగాని పేర్కొన్నారు. అయితే, దళితులపై వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూమన అనుచరులు ప్రజలపై దాడులు చేస్తున్నారు.. ఒక దళిత యువకుడ్ని బంధించి కొట్టారు.. పవన్ ఏం అయ్యాడో.. ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి ఏర్పడింది.. పవన్ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు అని

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పై మండిపడ్డ వైఎస్ఆర్సిపి నాయకులు

**డబ్బుతో పదవి కొన్నంత సులవు కాదు-సేవ చేయడం అంటే.**
**శిల్ప కుటుంబంపై విమర్శలు తగవు చేతనైతే మీరు సేవా కార్యక్రమాలు చేయండి హర్షిస్తాం. వైఎస్ఆర్సిపి నేతలు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:** శిల్ప కుటుంబం రెండు దశాబ్దాల కాలం నుండి నంద్యాల ప్రజలకు శిల్పా సేవా సమితి ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలను ఎటువంటి నిర్వహిస్తున్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితమే అయితే రాజకీయ దురుద్దేశంతో టిడిపి నేతలు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు తాజాగా శిల్ప సేవా సమితి కార్యక్రమాలను విమర్శిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేయడం తగదని శిల్ప కుటుంబంపై విమర్శలు చేయడం సరికాదని చేతనైతే విమర్శించిన వారు సేవా కార్యక్రమాలను చేపట్టాలని అటువంటి వారిని రాజకీయాలకతీతంగా తామంతా హర్షిస్తామని నంద్యాల వైఎస్ఆర్సిపి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు శిల్పా కుటుంబ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై అనవసరపు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో వాక్యలను తీవ్రంగా ఖండిస్తూ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ శశికళ రెడ్డి వైసీపీ నాయకుడు పార్థుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కారు రవికుమార్, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు శివయ్య మాట్లాడుతూ... నంద్యాలలో గత రెండు దశాబ్దాల కాలం నుండి శిల్ప సేవా సమితి ద్వారా



శిల్పాసహకార్, శిల్ప మహిళా సహకార బ్యాంక్, నంది రైతు సమాఖ్య, శిల్పా మినరల్ వాటర్ ఇలా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అయితే నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు శిల్పా కుటుంబం రైతులకు అన్యాయం చేస్తున్నారని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నంద్యాల మార్కెట్ యార్డ్ సంబంధించి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించిన ప్రారంభంలో 300 రూపాయలు నెలకు బాడుగ ఏర్పాటు చేసినా కూడా ఎవరు ఆ షాప్ లను బాడుగకు తీసుకోవడానికి ముందుకు రాని నేపథ్యంలో శిల్ప సేవా సమితిని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఆ షాపింగ్ కాంప్లెక్స్ లను మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి నెలకు 900 రూపాయలకు బాడుగకు తీసుకొని శిల్పాసహకార్, శిల్ప మహిళా బ్యాంక్, నంది రైతు సమాఖ్య ద్వారా రైతులకు సబ్సిడీపై ఎరువులు విత్తనాలను అందిస్తూ నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే నేడు మార్కెట్ విలువలకు అనుగుణంగా నిబంధన మేరకు ఆ షాపింగ్ కాంప్లెక్స్ లకు బాడుగలను చెల్లిస్తున్న కూడా టిడిపి నేతలు రాజకీయ కక్షతో, దురుద్దేశంతో అగ్ర నాయకుల వద్ద వారి పబ్బం గడపడానికి వారి రేటింగ్లను పెంచుకోవడానికి అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ చౌకబారు వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శిల్పా సేవా సమితి ద్వారా ఎటువంటి లాభా పేక్ష లేకుండా సేవలను నిర్వహిస్తున్నారని అటువంటి వారిపై అనవసరపు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. చేతనైతే ఎవరైతే విమర్శలు చేశారో వారు కూడా సేవా కార్యక్రమాలను చేపట్టాలని అటువంటి వారిని తాము రాజకీయాలకతీతంగా హర్షిస్తామని పేర్కొన్నారు.

# యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలి.






**సీఈఓ, సెట్కూరు డా!! కె.వేణుగోపాల్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 07:** సెట్కూరు – యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జ్యోతిభాపూలే గురుకుల పాఠశాల, డోన్ నందు 'హర్ ఘర్ తిరంగా' (ప్రతి ఇంటి పై మువ్వన్నెల జండా) ప్రచార కార్యక్రమం లో భాగంగా సీఈఓ, సెట్కూరు డా!! కె. వేణుగోపాల్ మాట్లాడుతూ.. హర్ ఘర్ తిరంగా ప్రతి భారతీయుడిని తమ ఇళ్లలోకి తిరంగను తీసుకువచ్చి, మన దేశ స్వాతంత్ర్య వేడుకలలో గర్వంగా ఎగురవేయమని, భారత జాతీయ జెండా కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు, మన దేశ ఐక్యతకు చిహ్నం అని తెలిపారు.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబించే విధంగా హర్ ఘర్ తిరంగా ప్రచారకార్యక్రమాలు ఆగష్టు 2 నుంచి 15 వ తేదీ వరకు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి దేశ రాజధాని వరకు నిర్వహిస్తున్నా రని తెలిపారు.భారత జాతీయ జెండాతో ప్రతి పౌరుడు గౌరవ భావంతో ఉండాలని, ఈ ప్రచారం ద్వారా లోతైన వ్యక్తిగత మరియు హృదయపూర్వక సంబంధంగా మార్చడానికి ప్రయత్నిస్తుందని, ప్రతి పౌరుడిలో లోతైన దేశభక్తిని పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు.యువత స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను ఎన్నటికీ మరువరాదని వారి ఆశయాలకు అనుగుగుణగా మహనీయుల అడుగుజాడల్లో నడవాలి అని పిలుపునిచ్చారు.జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారత పౌరులందరు కుల, జాతి, మతాలకు అతీతంగా సోదర భావనతో మెలగాలని, ఐక్యతతో దేశభివృద్ధికి తోడ్పాడాలని కోరారు.ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులందరూ స్వాతంత్ర దినోత్సవాన్నీ పురస్కరించుకొని తమ ఇళ్లపై జాతీయ జండా ఎగురవేసి హారఘర్ తిరంగా కార్యక్రమం ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు, పాఠశాల అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి.

**నీడ్ అసెస్మెంట్ సర్వే వేగవంతం చేయాలి.జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ప్రజా సానుకూల అవగాహన పెరిగేందుకు కృషి చేయాలి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 07:** జిల్లాలో ఆగస్టు 15లోగా మార్గదర్శులను, బంగారు కుటుంబాలకు మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.

గురువారం రాష్ట్ర సచివాలయం నుండి స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ కోసం డాక్యుమెంట్ అప్లోడ్, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు, కేబినెట్ ఆమోదం పొందిన ప్రాజెక్టులకు భూ కేటాయింపులు, జిల్లా స్థాయి లాజిస్టిక్స్ ప్లానింగ్, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ ప్రాజెక్టులు, అన్నదాత సుఖీభవ పథకానికి ఎన్పీసీఐ యాక్టివేషన్, యూరియా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. నంద్యాల కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటి వరకూ స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ లో భాగంగా నమోదైన బంగారు కుటుంబాలకు త్వరితగతిన మార్గదర్శులను గుర్తించి



మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న నీడ్ అసెస్మెంట్ సర్వేను వేగవంతం చేసి నిర్ణీతకాల పరిమితిలోగా పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అవగాహనను పెంచి సానుకూల ప్రజా దృక్పథం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు అవసరమైన ప్రాంతాల్లో వినియోగించాలని, యూరియా వినియోగం పై రైతులకు అవగాహన కల్పించాలని, అనవసరంగా యూరియా వాడడం



వల్ల కలిగే దుష్ప్రభావాలపై కూడా రైతులలో అవగాహన కలిగించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ వీసీలో వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ డి.రామునాయక్, సిపిఓ వేణుగోపాల్, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ లలిత, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కి హజ్ యాత్రికుల కృతజ్ఞతలు.


**24 గంటల్లో రూ.లక్ష రాయితీ చెల్లింపు పై హర్షం.**

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసిన విజయవాడ ఎంబార్కేషన్ యాత్రికులు.**




**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 07:** విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను ఎన్నుకుని, తక్కువ యాత్రికుల కారణంగా విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దుతో హైదరాబాద్ నుండి హజ్ యాత్రను పూర్తి చేసి ప్రభుత్వ రాయితీ ని అందుకున్న యాత్రికులు సియం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ముస్లిం మత పెద్దలు, సీనియర్ ఇమాములతో పాటు చేతిలో థ్యాంక్ యు సి. ఎం సార్ ప్లకార్డులు పట్టుకుని వారు కలిశారు.విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకున్న హజ్ యాత్రికులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు దృష్టికి తమ కృతజ్ఞతలను తీసుకువెళ్లాలని మంత్రి ఫరూక్ ను వారు కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం ఎన్నుకున్న 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఇచ్చిన హామీ మేరకు రూ.72 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి 24 గంటల వ్యవధిలోనే బ్యాంక్ అకౌంట్లకు జమ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ 2026 హజ్ కి విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకున్న వారికి రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఏపీ నుంచి హజ్ కు వెళ్లే వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీకృష్ణదేవరాయల పరిపాలన నేటి నాయకులు ఆదర్శంగా తీసుకోవాలి..!




**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల ఆగస్టు 07:** విజయనగర సామ్రాజ్య వ్యవస్థాపకుడు ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన నేటి పరిపాలకులు ఆదర్శంగా తీసుకోవాలని కాపు నాయకులు, బలిజ సంఘీయులు మోహన్, హరిచంద్ర, గాజుల హరి, సుబ్బారెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం పారిశ్రామిక మండల కేంద్రమైన బేతంచెర్ల పట్నంలోని స్థానిక పాత బస్టాండ్ నందు శ్రీకృష్ణదేవరాయల 516వ పట్టాభిషేక మహోత్సవములు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన రత్నములను రాశులుగా పోసి అమ్మిన పాలన అని, దేవస్థానములు, ఆనకట్టలు, చెరువులు, చెట్లు నాటుట, అష్టదిగ్గజ కవుల పోషకుడు, ఆముక్తమాల్యద గ్రంథకర్త, ఎన్నో ఎనలేని కార్యక్రమములు నిర్వహించి దేశ స్థాయిలో పరిపాలన దక్షిత ప్రసిద్ధి చెందిన వాసి అని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘీయులు మధు, సాయి, శేషు, రుద్రవరం కృష్ణుడు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత ప్రసాద వితరణ తనిఖీ

**ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 07:** మహానంది దేవస్థానంలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రసాద వితరణ ఈఓ శ్రీనివాస రెడ్డి తనిఖీ చేశారు. గురువారం క్షేత్ర పరిధిలో భక్తులకు ఉచితంగా ప్రసాదాన్ని అందజేస్తున్న ప్రాంతానికి వెళ్లి భక్తులతో ప్రసాదం ఎలావుందని అడిగి తెలుసుకున్నారు. సామాన్య భక్తుడిలా ప్రసాదాన్ని తీసుకుని తేడా వస్తే సహించేది లేదని సిబ్బందికి తెలియజేసారు. ప్రసాదం పంపిణీ చేసే ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అక్కడి సిబ్బందికి తెలియజేశారు.అంతకు ముందు ఆలయ పరిసర ప్రాంతాలలో పరిశీలించి తగుసూచనలు చేశారు.ఆయన వెంట సూపర్డెంట్లు శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ఏ ఈ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.



# శిరివెళ్ళ -కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా కొండమడుగుల.శ్రీనివాస రెడ్డి నియామకం.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 07:** మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామ టిడిపి లీడర్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డిని కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియమించారు.అనంతరం సొసైటీ చైర్మన్ గా నియమితులైన టిడిపి లీడర్ కొండమడుగుల శ్రీనివాస రెడ్డి,ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులను మరియు టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ని,మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి పట్టు శాలువులతో పూల మాలలతో సన్మానించి బొకేను అందజేసి సన్మానించారు.



ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, టిడిపి నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు, మురళి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అసరమైన యూరియాను అందించే బాధ్యత

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది. -మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 07:**
యూరియా సరఫరా విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
నంద్యాల జిల్లాలో యూరియా కృత్రిమ కొరతపై వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమీక్షా సమావేశం.రైతుల యూరియా కొరత అంశంపై సకాలంలో స్పందించి, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,త్వరలో నంద్యాల జిల్లాకు 10 వేల మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు.
కృత్రిమ కొరతను నివారించేందుకు రైతులు అవసరం మేరకే యూరియాను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు, ప్రభుత్వ చొరవతో ముందుగా సాగు నీరు విడుదల కావడంతో అంచనాకు మించి జిల్లాలో పెరిగిన పంట సాగు,పంట సాగు విస్తీర్ణం పెరగడంతో అభద్రతభావంతో అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసిన రైతులు,అపోహాలతో యూరియా కృత్రిమ కొరత సృష్టించడంతో.. కొంతమంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్న మంత్రి
నంద్యాల జిల్లాలో ప్రతి రైతుకు అవసరమైన మేరకు యూరియాను అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భరోసా వ్యక్తం చేశారు. గురువారం నాడు బనగానపల్లెలో కృత్రిమ యూరియా కొరతపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో రైతులు అభద్రతాభావంతో అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి, కృత్రిమ కొరత సృష్టించవద్దని మంత్రి రైతన్నలకు విజ్ఞప్తి చేశారు.. ఈ ఏడాది పంటలు ఎక్కువగా సాగైన క్రమంలో భవిష్యత్తులో యూరియా కొరత ఏర్పడుతుందనే ముందుచూపుతో చాలా మంది రైతులు అదనంగా యూరియా కొనుగోలు చేసి, భద్రపరచడం సరికాదని మంత్రి పిలుపునిచ్చారు.. దీని వలన కొంతమంది రైతులు యూరియా కొరతతో ఇబ్బంది పడే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఈ కృత్రిమ కొరతను నివారించేందుకు రైతులు తమకు అవసరం



ఉన్నమేరకే యూరియాను కొనుగోలు చేయాలన్నారు. ఈ అంశంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుతో మంత్రి ప్రత్యేకంగా ఫోన్ లో మాట్లాడి, నంద్యాల జిల్లాకు రావాల్సిన 10 వేల మెట్రిక్ టన్నులు యూరియాను సాధ్యమైనంత త్వరగా సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగింది.. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు త్వరలో నంద్యాల జిల్లాకు ఇవ్వాల్సిన 10 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ నెలలో దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయనున్న క్రమంలో.. యూరియా దొరకదనే అపోహాలకు రైతులు లోనుకావద్దని మంత్రి హితవు పలికారు. ప్రతి రైతుకు అసరమైన మేరకు యూరియాను అందించే బాధ్యత మా కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నంద్యాల జిల్లాలో గత ఏడాది కన్నా ఈ సంవత్సరము ముందస్తుగా వర్షాలు కురవడంతో... మే, జూన్ నెలల నుంచే నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ డివిజన్ లలో మొక్కజొన్న, మినుము, సోయాబీన్ సాగు విస్తీర్ణము పెరిగింది. జిల్లాలో సాధారణ విస్తీర్ణం 238453 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు 161919 హెక్టార్ల మేరకు పంట సాగు చేయడం జరిగింది. అదే సమయంలో జిల్లాలో ముందుగా వర్షాలు కురవడం, కాల్వలకు సాగు నీరు జూలై మాసంలో విడుదల చేయడం వల్ల పంట విస్తీర్ణం గతేడాదితో పోలిస్తే దాదాపు ఆగష్టు మొదటి వారానికి 55000 హెక్టార్లు గత ఏడాది కంటే ఎక్కువగా సాగు చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ సంవత్సరం దాదాపుగా 75,000 హెక్టార్లలో వరి సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేశారు.. అంటే సాధారణ సాగు కన్నా 15,000 హెక్టార్లు అధికంగా ఉంటుందని అంచనా.. మొక్కజొన్న పంట గత సంవత్సరం కంటే 20,000 హెక్టార్లు లలో అధికంగా సాగు చేయబడుతుంది. మంత్రితో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో డీఏవో వెంకటేశ్వర్లు, కోవెలకుంట్ల ఏడిఏ సుధాకర్, నంద్యాల ఏడిఏ ఆంజనేయులు, బనగానపల్లి, కోవెలకుంట్ల, సంజామల మండల ఏవో లు పాల్గొన్నారు.

## జిల్లాలో తప్పిపోయిన వారిని కనిపెట్టేందుకు ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమం ఏర్పాటు.

### ప్రత్యేక పోలీస్ బృందాల ద్వారా గాలింపు చర్యలు.

### ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో పది సంవత్సరాల క్రితం నమోదైన మిస్సింగ్ కేసును చేదించిన పోలీసు బృందాలు.

### సత్ఫలితాలను ఇస్తున్న ఆపరేషన్ కార్యక్రమం. -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 07:**
రాష్ట్రవ్యాప్తంగా తప్పిపోయిన బాలికలను గుర్తించడం, రక్షించడం మరియు వారి కుటుంబాలతో కలపడం కొరకు ఆపరేషన్ ట్రేస్ అనే కార్యక్రమం నిర్వహించాలన్న ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్ లలో ఎస్ డి పి ఓ ఆధ్వర్యంలో ఆపరేషన్ ట్రేస్ కొరకు ప్రత్యేక బృందాలను



ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 10 సంవత్సరాల క్రితం తప్పిపోయిన అమ్మాయిని ట్రేస్ చేసి తల్లిదండ్రులకు అప్పగించిన ఆత్మకూరు పోలీసులు. ఆత్మకూరు పట్టణానికి చెందిన మిస్సింగ్ గర్ల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో తక్కువ మార్కులు వచ్చాయని తల్లిదండ్రులు మందలించడంతో 2015లో ఇంటి నుంచి వెళ్లిపోవడం జరిగింది. ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 76/2015 గా మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా గాలింపు చర్యలు చేపట్టగా ఆచూకీ లభించకపోవడంతో కేసును క్లోజ్ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు కేసు రీఓపెన్ చేసి దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది. ఎట్టకేలకు కర్ణాటక రాష్ట్రంలో చిక్బల్లాపూర్ జిల్లాలో నగరిగిరి అనే ఓం శాంతి ఓం ఆశ్రమంలో మిస్సింగ్ గర్ల్ ఉన్నట్లు గుర్తించి నేడు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ఆత్మకూరు ఎమ్మార్వో సమక్షంలో మిస్సింగ్ గర్ల్ ను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. పై కేసును చేయించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## ఆమడాల గ్రామంలో శక్తి యాప్ సైబర్ క్రైమ్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం.

### మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 07:**
ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాల నియంత్రణకు సమాజంలో మహిళలకు అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేడు కోవెలకుంట్ల మండల పరిధిలో అమడాల గ్రామంలో నంద్యాల మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి మహిళలకు



అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహిళలు ప్రతి ఒక్కరూ వారి సెల్ ఫోన్లో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలు పట్ల అవగాహన పెంచుకోవాలని, మీ వ్యక్తిగత సమాచారం ఎవరితోనో పంచుకోరాదని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు. అత్యవసరమైన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అనగా 112 ,1098,1972,1930 181,గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాల గురించి అలాగే ప్రస్తుత సమాజంలో మహిళలపై జరిగే నేరాలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు పనులకు వెళ్లేటప్పుడు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదని తద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గౌతమి తో పాటు కోయిలకుంట్ల ఎస్సై మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆళ్ళగడ్డలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వారి పట్టాభిషేక ఉత్సవ వేడుకలు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ ఆగస్టు 07:** విజయనగర సామ్రాజ్యాధినేత ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల కాలంలో రాయలసీమలో ప్రజలు వీధుల్లో రత్నాలను రాశులుగా పోసి అమ్మినారు అంతటి ఘన కీర్తి చరిత్ర కలిగిన చక్రవర్తి దేశభాషలందు తెలుగు లెస్స అని నినదించిన మహారాజు దక్షిణ భారతదేశ మొత్తాన్ని ఏకచక్రాధిపత్యముగా పరిపాలన చేసిన హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల వారు క్రీస్తు శకం 07 -08 -1509వ సంవత్సరము శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం సందర్భంగా నియోజకవర్గ ఆళ్లగడ్డ నియోజకవర్గ బలిజ
సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎంవి ప్రసాద్, అధ్యక్షులు నల్లగట్ల బాలుడు, అర్జీగారి నరసింహులు ఆధ్వర్యంలో బలిజ సంఘీయులందరూ గవర్నమెంట్ కాలేజీ ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణదేవరాయల విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లి నాలుగు రోడ్ల సర్కిల్లో మానవహారంగా నిలబడి జయహో శ్రీకృష్ణదేవరాయలు అని నినాదాలు చేశారు, తరువాత అన్నదాన దాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో బలిజ సంగియులు




మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం రావడానికి, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు గెలుపులో ఇతర వర్గాలతో పాటు, అత్యధికంగా బలిజలు ఓటు వేసి గెలిపించారని తెలియజేశారు, కనుక ఆళ్లగడ్డలో బలిజ సంఘీయుల కోరిక మేరకు ఆళ్లగడ్డలో బలిజలకు కళ్యాణ మండపము మరియు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహ ఏర్పాటు కొరకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు రాందాసు, ఆకుల చిన్న వెంకటసుబ్బయ్య, మైలేరి మల్లయ్య ,సిద్ధి నారాయణ, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, గుత్తి నరసింహుడు, కొల్లం పుల్లయ్య, జింక వెంకటస్వామి, వెంకటసుబ్బయ్య , వీరయ్య, ఆంజనేయులు, మద్దిలేటి, పార్వా నరసయ్య, ఉల్లి సుబ్బరాయుడు, ఈశ్వరయ్య , శ్రీరాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మన జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 07:** డోన్ కొత్తపేట ఎంపిపి స్కూల్ హెచ్ ఎం ఏఆర్. ఈశ్వరరావు
ఆగష్టు 7 న జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో కొత్తపేట ఎంపీపి స్కూల్ నందు
సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ ఎం ఏఆర్. ఈశ్వరరావు అధ్యక్షతన జాతీయ గీతం రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ, ప్రసాద్, రామకృష్ణ ,సుదర్శన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోన్ కొత్తపేట ఎంపిపి స్కూల్ హెచ్ ఎం ఏఆర్. ఈశ్వరరావు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1861 మే 7 వ తేదీన దేవేంద్రనాథ ఠాగూర్, శారదాదేవిలకు జన్మించాడు. ఈయన తన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబెల్ బహుమతిని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి గా పేరుగాంచిన మహానుభావులు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్. రవీంద్రుడు మొదటి నుండి జాతీయ భావాలున్నవాడు. దేశభక్తి గీతాలను పాడాడు. రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన "జనగణమణ" ను జాతీయ గీతంగా ప్రకటించారు. రచయితగా,



సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా ,గొప్ప మానవతావేత్తగా ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయాడు. మాతృభూమి, మానవసంబంధాలపట్ల అచంచలమయిన నమ్మకం, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ 1941 ఆగష్టు 7న మరణించాడు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని
విద్యార్థులందరూ సమాజ సేవ లో భాగస్వాములై దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి, డోన్ కొత్తపేట ఎంపిపి స్కూల్ హెచ్ ఎం ఏ ఆర్. ఈశ్వరరావు కోరారు. అలాగే సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి విద్యార్థులకు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ,నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని, విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కు,నోటికి చేతిరుమాలు అడ్డంపెట్టుకోవాలని,
నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 8 ఆగస్టు 2025

# కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలలో అర్హులందరూ పేర్లు నమోదు చేసుకోవాలి.

**గ్రామపంచాయతీ స్థాయిలో ఆర్థిక స్వావలంబన సాధించాలి.**

**అమరావతి సర్కిల్ ఎస్బిఐ సిజిఎం రాజేష్ కుమార్ పాటిల్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 07:**
కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలలో అర్హులందరూ తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని అమరావతి సర్కిల్ ఎస్బిఐ సిజిఎం రాజేష్ కుమార్ పాటిల్ పేర్కొన్నారు.
గురువారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో... కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై గ్రామస్థాయి ఆర్థిక స్వావలంబనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జన్ ధన్ యోజన, పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల పై ఎస్బిఐ ఖాతాదారులు, ప్రజలకు అవగాహన కల్పించారు.
అనంతరం అమరావతి సర్కిల్ ఎస్బిఐ సిజిఎం మాట్లాడుతూ... ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రాలలో సామాజిక భద్రత పథకాలలో అర్హులైన వారందరూ పేర్లు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్బిఐ సూచనలు అనుసరించి... గ్రామపంచాయతీ స్థాయిలో ఆర్థిక సావలంబన సాధించడానికి ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో అందిస్తున్న సేవలపై విశదీకరించారు.
సైబర్ నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై అడిషనల్ ఎస్పీ జావలి సమావేశంలో అవగాహన కల్పించారు.
అనంతరం ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు సంబంధించి జీవిత బీమా రెండు లక్షల రూపాయల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.
అంతకుముందుగా కార్యక్రమంలో కర్నూలు కళాజాత కళాకారులు సామాజిక భద్రతా పథకాలపై జానపద రీతిలో వినోదాత్మకంగా వివరించారు.
ఈ కార్యక్రమంలో ఎస్బిఐ డీజీఎం వి. హేమ, ఆర్ ఎం సూర్య ప్రతాప్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, నాబార్డ్ డీడీఎం కార్తీక్, డిఆర్డిఏ పిడి వైవి శ్రీధర్ రెడ్డి, ఫైబర్ సీఐ వంశీ, తిమ్మరాజు పల్లి, చాపిరేవుల సర్పంచులు శేషారెడ్డి, డిఎన్ రాజు, యూనియన్, ఇండస్, యాక్సిస్ మరియు ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# బీసీ నాయకునిపై దాడి కి నిరసన గా... నంద్యాల లో కదంతొక్కిన బీసీ లు..!


**-ప్రజాస్వామ్యంలో బీసీలపై దాడులు దుర్మార్గం.**
**-రాజకీయంలో గెలుపోటములు సహజం.**
**-బీసీ మహిళపై.. నేడు బీసీ నాయకుని పై దాడి హేయమైన చర్య.**
**-వైస్సార్సీపీ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివ శంకర్ నాయుడు.**
**-ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి నిరసనగా నంద్యాలలో భారీ ఎత్తున నిరసన తెలిపిన బీసీ ప్రజా సంఘాలు, ప్రజలు.**


మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ఆర్సిపి బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివ శంకర్ నాయుడు



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 07:**
లిభారతదేశ ప్రజాస్వామ్యంలో బీసీలపై దాడులు దుర్మార్గం, అనైతికం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని వైయస్సార్సీపీ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్ నాయుడు అన్నారు. బుధవారం కడప జిల్లాలో బీసీ నాయకుడైన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై జరిగిన దాడికి నిరసనగా నంద్యాల పట్టణంలో వైస్సార్సీపీ పార్టీ, బీసీ సంఘాల నాయకులు, ప్రజలు తదితర వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో కలిసి, ముందుగా పట్టణంలోని పద్మావతి నగర్ ఆర్చి వద్ద ఉన్న జ్యోతిబా పూలే( జ్యోతిరావు గోవిందరావు పూలే) విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. అనంతరం విలేకరులతో వైఎస్ఆర్సిపి పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర్ నాయుడు మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర రాజకీయాలలో గెలుపు ఓటములు సమానమని, గెలుపొందిన పార్టీ నాయకులు ఓడిపోయిన పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గం, బాధాకరమన్నారు. ఇటువంటి చరిత్ర గతంలో ఎన్నడూ లేదన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం బిసి కుటుంబాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండటం మంచిది కాదన్నారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీలపై దాడులు ఆపకపోతే వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కు బిసి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. నిన్న బీసీ మహిళ, కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక పై, నేడు బీసీ నాయకుడు, కడప జిల్లా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడులు చూస్తుంటే బీసీలపై కూటమి ప్రభుత్వంకు ఎంతవరకు ప్రేమ ఉందో రాష్ట్రంలోని బీసీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ పుల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి చిన్నబాబు, రాష్ట్ర మత్స్యశాఖ మాజీ డైరెక్టర్ శేఖర్, నంద్యాల మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా స్టూడెంట్ వింగ్ సురేష్ యాదవ్, పంచాయతీరాజ్ వింగ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామ్, లక్ష్మణ్, తదితర బీసీ సంఘాల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మండలం ఆగస్టు 07:**
గురువారం నాడు వ్యవసాయ అధికారి ప్రసాదరావు నంద్యాల మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా ఎరువుల నిలువలను, స్టాక్ రిజిస్టర్లను, వివిధ అనుమతి పత్రాలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. నంద్యాలలోని ఎరువుల దుకాణాల యజమానులు ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారము ఎరువుల వ్యాపారం చేయాలని, గోడౌన్లు మరియు దుకాణాల యందు ఎరువుల నిలువల వివరాలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అలాగే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని అదేవిధంగా ఎరువులను రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలియజేయడం జరిగినది. అలాగే జిల్లాకు కేటాయించిన ఎరువులను నంద్యాల జిల్లాలోనే విక్రయించాలని తెలియచేశారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహించిన, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన, వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం జరిగినది. ఈ ఆకస్మిక తనిఖీలు ఇకముందు కూడా కొనసాగుతాయని తెలిపారు.

# గ్రామ మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డిని పరామర్శించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ ఆగస్టు 07:** మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామ టీడీపీ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి అనారోగ్యం తో నంద్యాల పట్టణంలోని శాంతిరామ్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న విషయాన్ని తెలుసు కొన్న టిడిపి యువ నాయకు డు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. అక్కడ ఉన్న వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట మండల టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మురళి టిడిపి నాయకులు ఉన్నారు.

# శ్రావణ మాసం సందర్బంగా తితిదే ప్రత్యేక కార్యక్రమాలు.






**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 07:**
పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీ శ్రావణ పౌర్ణమి రోజున కర్నూలు శివారులోని గోదా రంగనాథ స్వామి దేవస్థానం, గోదా గోకులం నందు, నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు రక్షాబంధన కార్యక్రమం,16వ తేదీ కృష్ణాష్టమి సందర్భంగా కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం మరియు గోశాల, నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం, రేవనూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, ఆదోని శ్రీకృష్ణ మందిరం నందు గోపూజ కార్యక్రమాలను ఉదయం 8 గంటలకు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానర్లను గోదా గోకులం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పవిత్ర కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా, ట్రష్టి పల్లెర్ల నాగరాజు, బాల సుధాకర్, వేముల జనార్ధన్, తల్లం సురేష్, పాలాది సుబ్రహ్మణ్యం, తుమ్మేపల్లి శ్రీనివాసరావు, లింగం రవి, మహేశ్వర రెడ్డి, ఇటికాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాష్, చిత్రాల వీరయ్య, దత్త కృపాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్సీ

**విజయవాడలో ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ ఈఎన్సీ అబ్బవరపు శ్రీనివాస్**
**లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న అధికారులు**
**ఏకలవ్య స్కూళ్ల బిల్లుల కోసం రూ. 25 లక్షలు డిమాండ్**
**కాంట్రాక్టర్ నుంచి నగదు స్వీకరిస్తుండగా అరెస్ట్**
**భారీ అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న ఏసీబీ**



విజయవాడ **ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఓ ఉన్నత స్థాయి అధికారి అవినీతి బాగోతం బయటపడింది. ఆ శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఈఎన్సీ) అబ్బవరపు శ్రీనివాస్ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విజయవాడలో అరెస్ట్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 25 లక్షల లంచం తీసుకుంటుండగా ఆయన రెడ్ హ్యాండెడ్గా పట్టుబడటం సంచలనం సృష్టించింది.
వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన నిర్మాణ పనుల బిల్లులను మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ కృష్ణంరాజు నుంచి ఈఎన్సీ శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశారు. బిల్లుల చెల్లింపు కోసం మొత్తం రూ. 50 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గుత్తేదారు ఇప్పటికే రూ. 25 లక్షలు చెల్లించారు. అయితే, మిగిలిన రూ. 25 లక్షల కోసం శ్రీనివాస్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో, వేధింపులు తట్టుకోలేక కాంట్రాక్టర్ కృష్ణంరాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం గురువారం నాడు శ్రీనివాస్ రూ. 25 లక్షల నగదును స్వీకరిస్తున్న సమయంలో అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుని అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన శాఖలో ఇంజనీర్-ఇన్-చీఫ్ స్థాయి అధికారి లంచం కేసులో పట్టుబడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అనవరమైన సేంద్రియ పద్ధతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మరిస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామి నాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంత రంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చ బడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధ నారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటు నిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

---

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**● పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం ● పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు



కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటు-ంబసభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

---

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**● అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**

**● కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

---

# వైపరీత్యాల సుడిలో దేవభూమి

దేవభూమిగా పేరు పొందిన ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు వైపరీత్య వలయాలుగా మారడం శోచనీయం. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఆకస్మిక వరదల ప్రళయం జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు, క్లౌడ్ బరస్ట్‌ల విపత్తుతో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. ఉత్తరాఖండ్‌లో నాలుగు జాతీయ రహదారులతో సహా 617 రోడ్లు ధ్వంసమయ్యాయి. 130 మందికి పైగా ప్రజలను సహాయక బృందాలు రక్షించాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. ధరాలీ గ్రామమే వరదలకు కొట్టుకుపోయింది. మరో గ్రామం సుకీ జలమయమైంది. హిమాచల్‌లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కిన్నౌర్ జిల్లాలో భారీ వరదలు సంభవించడంతో కైలాస్ యాత్ర ట్రెక్కింగ్ మార్గంలో వందలాది మంది యాత్రికులు వరదల్లో చిక్కుకున్నారు. ఐటిబిపి సిబ్బంది స్పందించి 413 మంది యాత్రికులను కాపాడగలిగింది. ఈ విధంగా ఏటా ఈశాన్య భారతంలో జలప్రళయం సంభవించడం, కొండచరియలు విరిగిపడడం, గ్రామాలు నేలమట్టం కావడం తరచుగా జరుగుతోంది. పర్యాటక ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన ఈశాన్య భారతంలో టూరిజం అభివృద్ధి చెంది ఆదాయం బాగా వస్తున్నా పొంచి ఉన్న విపత్తుల నివారణ ప్రణాళికలపై ఆయా ప్రభుత్వాలు శ్రద్ధ చూపించడం లేదు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయే సరికి పాలనా యంత్రాంగాలు కళ్లు తెరిచి లబోదిబోమనడం తప్ప ఈ వైపరీత్యాలను ఎలా నివారించగలమో అన్న ప్రయత్నాలు సరిగ్గా జరగడం లేదు. 2013 లో కేదార్‌నాథ్ విషాద సంఘటన నుంచి దేశం సరైన గుణపాఠం నేర్చుకోవడం లేదనిపిస్తోంది.



ఆనాడు వేలాది గ్రామాలు వరదల్లో దెబ్బతిన్నాయి. 5000 మంది గల్లంతయ్యారు. క్రమబద్ధం లేకుండా సాగే రియల్ ఎస్టేట్ నిర్మాణాలు విధ్వంసాన్ని మరింత తీవ్రం చేశాయి. 2021లో హిమనదీయ సరస్సు విస్ఫోటనంతో వరద ప్రళయం సంభవించి చమోలీ ప్రాంతాన్ని నాశనం చేసింది. అలాగే జోషిమఠ్ విధ్వంసం ప్రళయం సృష్టించింది. టూరిస్టులను ఆకర్షించడానికి నదీ తీర ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాల నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతిపరంగా కొన్ని వైపరీత్యాలు జరుగుతుండగా, మానవ కల్పిత చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం.సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చి వేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. అరుణాచల్‌లోని భారీ డిబాంగ్ డ్యామ్ నిర్మాణం కోసం 2.7 లక్షల చెట్లను కూల్చివేశారు. డెహ్రాడూన్‌లో ప్రాజెక్టుల కోసం 11,000 చెట్లను కూల్చివేయడానికి ప్రభుత్వ వర్గాలు సిద్ధం కాగా, సుప్రీం కోర్టు అడ్డుచక్రం వేసింది. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు ఒక ప్రణాళిక లేకుండా సాగే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ అధ్యయనం పేర్కొంది.గత ఏడాది నైరుతి పవనాల ప్రభావంతో సిక్కిం, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో కుంభవృష్టి సంభవించి ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. వేలాది మంది నిర్వాసితులయ్యారు. 34 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోంలోని 19 జిల్లాల్లో మూడు లక్షల మంది వరకు వరద బాధితులయ్యారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నివారణకు బడ్జెట్‌లో మూడోవంతు వెచ్చిస్తోంది. అయినా సరైన ప్రణాళికలు ఆచరణలోకి రావడం లేదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో నేల క్షీణించి కోతకు గురికావడం. జోషిమఠ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో విపరీత పరిణామాలు సంభవించడం చర్చనీయాంశం అవుతున్నాయి. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) ఈ కొండచరియల ప్రమాదాలపై 2020లో అధ్యయనం నిర్వహించింది.దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు అకస్మాత్తుగా విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ తన నివేదికలో హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి ఉత్తరాఖండ్ 51 శాతం అనువైన ప్రాంతంగా వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం రికార్డుకెక్కింది. ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించడానికి, తగిన మౌలిక సౌకర్యాలు కల్పించడానికి 'నేషనల్ ల్యాండ్ స్లైడ్ ససెప్టిబిలిటీ మేపింగ్' ప్రక్రియను అమలు చేయవలసి ఉంటుందని జిఎస్ఐ సూచిస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 8 ఆగస్టు 2025

# రాజస్థాన్ రాయల్స్‌తో సంజూ శాంసన్ తెగదెంపులు



ఐపీఎల్ 2025 ముగిసినప్పటి నుంచి సంజూ శాంసన్ పేరు చర్చనీయాంశంగా మారింది. అతడు 2015 నుంచి రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ ప్లేయర్.. వచ్చే సీజన్‌లో కొత్త జెర్సీలో కనిపించనున్నాడి ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అతడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి చేరతాడని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు క్రిక్‌బజ్ నివేదించింది. దీంతో అతడికి, రాజస్థాన్‌కు మధ్య తీవ్రమైన విభేధాలు తలెత్తినట్లు స్పష్టమవుతోంది.ఐపీఎల్ 2025 సందర్భంగా రాజస్థాన్ రాయల్స్, సంజూ శాంసన్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి వచ్చిన తర్వాత 2015లో సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌లో చేరాడు. అప్పటి నుంచి ఇదే జట్టులో కొనసాగుతున్నాడు. టీనేజ్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చిన అతడు.. కెప్టెన్ అయ్యాడు. కానీ గత సీజన్‌లో మేనేజ్‌మంట్ తీరుపట్ల అతడు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓపెనింగ్ ప్లేస్ విషయంలోనూ వివాదాలు తలెత్తినట్లు సమాచారం. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్‌లు ఓపెనర్‌లుగా సెట్ కావడంతో సంజూ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. ఇదే అతడు ఆర్ట్ అయ్యేందుకు కారణమా అంటే స్పష్టత లేదు. ఇక హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సైతం అతడికి పొసగడం లేదని సమాచారం.కొన్ని రోజులుగా సంజూ శాంసన్.. సీఎస్కే మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంజూ ఫ్యామిలీ అయితే ఏకంగా వచ్చే సీజన్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడబోడని చెప్పేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనను రిలీజ్ చేయలని అతడు రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు తెలుస్తోంది.అయితే ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు సంజూను రిటైన్ చేసుకుంది. 2027 సీజన్ వరకు ఈ ఒప్పందం కొనసాగుతోంది. ఒకవేళ అగ్రిమెంట్ బ్రేక్ చేయాలంటే ఫ్రాంఛైజీ అంగీకారం తప్పనిసరి. సంజూనే జట్టును వీడాలని భావిస్తున్నందున.. ప్రస్తుతం ఉన్న అవకాశాలపై ఆ ఫ్రాంఛైజీ దృష్టిసారించింది! ఇందులో భాగంగా సీఎస్కే సహా పలు ఇతర ఫ్రాంఛైజీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అయితే కేవలం వన్ వే ట్రేడ్ ద్వారా సంజూను ఇచ్చేందుకు రాజస్థాన్ ఆసక్తి చూపించడం లేదట. బదులుగా ఆటగాడిని రీప్లేస్ చేయాలని చూస్తోందట. అందుకే డీల్ ఆలస్యం అవుతోందని సమాచారం. మరి సంజూ విషయంలో రాజస్థాన్ రాయల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది.




# అంకిత్ కుమార్ తుఫాను బ్యాటింగ్‌తో విధ్వంసం

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభమైంది. దీంతో కొంతమంది ఐపీఎల్ స్టార్లు ఈ లీగ్‌లో తమ సత్తా చాటుతున్నారు. ప్రస్తుతం లీగ్‌లో 7వ మ్యాచ్ గత రాత్రి జరిగింది. ఇందులో వెస్ట్ ఢిల్లీ బ్యాటర్ అంకిత్ కుమార్ సౌత్ ఢిల్లీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ తరపున ఆడే అంకిత్ కుమార్ తన విధ్వంసక బ్యాటింగ్‌తో మ్యాచ్ ఉత్కంఠను తారా స్థాయికి చేర్చాడు. సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్‌తో జరిగిన మ్యాచ్‌లో, అంకిత్ 46 బంతుల్లో 96 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చాడు. తన తుఫాన్ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 7 సిక్సర్లు బాదేశాడు. అంకిత్ విధ్వంసక బ్యాటింగ్ ఫలితంగా వెస్ట్ ఢిల్లీ జట్టు 15.4 ఓవర్లలో 186 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. అంకిత్ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించడమే కాదు.. ఐపీఎల్ ఫేమ్ దిగ్వేష్ రతితో మైదానంలో అతని వాగ్వాదం మ్యాచ్ వాతావరణాన్ని మరింత హీటెక్కించింది. ఈ సమయంలో, ఇద్దరి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. అయితే, త్వరగానే గొడవ సద్దుమణిగింది. ఈ మ్యాచ్‌లో దిగ్వేష్ రతి చాలా ఖరీదైనవాడిగా నిరూపితమయ్యాడు. అతను కేవలం 2 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంకిత్ కుమార్‌తో పాటు, క్రిష్ యాదవ్ కూడా వెస్ట్ ఢిల్లీ తరపున అద్భుతంగా రాణించాడు. వికెట్ కీపర్ బ్యాట్స్ మాన్ క్రిష్ 42 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ లో అతను 9 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. ఈ విధంగా, అంకిత్‌తో కలిసి, క్రిష్ మొదటి వికెట్‌కు 158 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్ గురించి మాట్లాడితే, సౌత్ ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. సౌత్ ఢిల్లీ తరపున కున్వర్ బిధురి, కెప్టెన్ ఆయుష్ బదోని ఆకట్టుకున్నారు. మిగతా ప్లేయర్లు ఆకట్టుకోలేకపోయారు. ఈ కారణంగానే ఆ జట్టు 200 పరుగుల కంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. దీని కారణంగా స్టార్లతో నిండిన సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్ జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.

# భారత్‌కు బుమ్రా ఎన్నో గొప్ప విజయాలను అందించాడు

**• బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై ట్రోలింగ్ : హర్షా భోగ్లే**

వరల్డ్ నెంబర్ వన్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ముఖ్యంగా అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు రెస్ట్ తీసుకోవడంపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి తోడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో భారత్ రెండు ఓడిపోయింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. బుమ్రా రెస్ట్ తీసుకున్న రెండు టెస్టుల్లోనూ టీమిండియా విజయం సాధించింది.ఇదే విషయమై సోషల్ మీడియాలో కొందరు బుమ్రాని టార్గెట్ చేస్తూ వచ్చారు. దాంతో కామెంటేటర్ హర్షా భోగ్లే నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ పేసర్లలో బుమ్రా ఒకడని, ఇలాంటి విమర్శలు అన్నీ దాటుకుని వచ్చాడని హర్షా గుర్తు చేశాడు. అలాంటి ఆటగాడిని ట్రోల్ చేయడం అంటే అజ్ఞానమే అంటూ గట్టిగా వాయించేశాడు. అభినందించకపోయినా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నాడు.”నిజంగా? బుమ్రాని ట్రోల్ చేస్తున్నావా? నువ్వు వాళ్లల్లో ఒకడివి కాకపోతే మంచిదే. అయితే వాళ్లలో ఒకడివే అయితే.. బుమ్రా అవడానికి ఎంత కష్టాన్ని, త్యాగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందో నీకు ఎలాంటి అవగాహన లేదని చెప్పొచ్చు. ఇంకా.. అతను ఎంత గొప్ప మ్యాచ్ విన్నరో నీకు అర్థం కానట్టే. అతను భారతదేశానికి అత్యుత్తమ విజయాలు అందించిన బౌలర్లలో ఒకడు. నిజానికి మిగతా బౌలర్ల కన్నా దాదాపు ఎక్కువ ఓవర్లే వేశాడు” అంటూ ఎక్స్ వేదికగా హర్షా భోగ్లే పోస్ట్ చేశాడు.హర్షా భోగ్లే పోస్ట్ కింద ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చాడు. మేమేమీ ట్రోల్ చేయడం లేదు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నాము. అది కూడా తప్పనే అంటారా? అని ప్రశ్నించాడు. దానికి హర్షా రిప్లయ్ ఇస్తూ.. ‘కాదు, అది మంచిదే. అయితే గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. ప్రతీ శరీరం వేరుగా ఉంటుంది. అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం చూపలేము కదా’ అని రిప్లయ్ ఇచ్చాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్ లలో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు వేసిన బుమ్రా 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ - ఇండియా సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ 23 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలవగా.. జోష్ టంగ్ 19 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బెన్ స్టోక్స్ 17 వికెట్లు పడగొట్టగా, బుమ్రా 14 వికెట్లతో నిలిచాడు.



# బహుమతి తీసుకోవడానికి సిరాజ్ ఎందుకు నిరాకరించాడు!


భారత్ ఇంగ్లాండ్‌పై ఓవల్ టెస్ట్‌లో 6 పరుగుల తేడాతో సాధించిన ఉత్కంఠభరిత విజయం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఐదో రోజున మహ్మద్ సిరాజ్ వేసిన డేంజరస్ బౌలింగ్‌తో ఇంగ్లాండ్‌ను 367 పరుగులకు భారత్ ఆలౌట్ చేసింది. సిరాజ్ ఆ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీశాడు, దీని కారణంగా అతనికి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. మ్యాచ్ తర్వాత ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ అవార్డు విజేతలకు బహుమతులు అందించింది, అయితే సిరాజ్ ఆ బహుమతిని తీసుకోలేదు. ఓవల్ టెస్ట్ తర్వాత మహ్మద్ సిరాజ్‌ను ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపిక చేశారు. గౌతమ్ గంభీర్, బ్రెండన్ మెకల్లమ్ వరుసగా హ్యారీ బ్రూక్, శుభ్‌మన్ గిల్ లను ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా ఎంపిక చేశారు. ఈ అవార్డు విజేతలకు మ్యాచ్ తర్వాత షాంపైన్ బాటిల్‌ను బహుమతిగా ఇచ్చింది, అయితే మహ్మద్ సిరాజ్ దానిని తీసుకోలేదు. మరోవైపు, శుభ్‌మన్ గిల్ షాంపైన్ బాటిల్‌ను స్వీకరించాడు, కాని సిరాజ్‌కు గౌరవంగా అతను బాటిల్‌ను ఓపెన్ చేయలేదు. మహ్మద్ సిరాజ్ షాంపైన్ బాటిల్‌ను తీసుకోలేదు, ఎందుకంటే ఇస్లాంలో మద్యం సేవించడం హరామ్ (నిషిద్ధం). ఈ సంవత్సరం ఐపీఎల్2025 ప్రారంభానికి ముందు సిరాజ్ హజ్



యాత్రకు కూడా వెళ్ళిన సంగతి తెలిసిందే. మహ్మద్ సిరాజ్, భారత్ %జం% ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక ఓవర్లు వేసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అతను సిరీస్‌లోని ఐదు మ్యాచ్‌లలో మొత్తం 185.3 ఓవర్లు బౌలింగ్ చేశాడు, అదే సమయంలో అతను 23 వికెట్లు తీశాడు. ఇన్ని ఓవర్లు, నెట్స్‌లో ప్రాక్టీస్, చాలా రోజుల ఫీల్డింగ్ తర్వాత సిరాజ్ మాత్రమే కాదు, ఏ ఆటగాడి శరీరమైనా అలసిపోతుంది. అయినప్పటికీ, అతను ఓవల్ టెస్ట్‌లో ఐదో రోజున గంటకు 143 కిమీ వేగంతో బంతిని విసిరి అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత, ఐసిసి తన తాజా టెస్ట్ ర్యాంక్‌లను విడుదల చేసింది. జస్ప్రీత్ బుమ్రా ప్రపంచ టాప్ ర్యాంక్ టెస్ట్ బౌలర్‌గా ఆధిపత్యం చెలాయించగా, ఇంగ్లాండ్‌కు చెందిన గస్ అట్కిన్సన్, భారతదేశానికి చెందిన మొహమ్మద్ సిరాజ్ గణనీయమైన పురోగతి సాధించారు. ఓవల్ అద్భుత ప్రదర్శన తర్వాత సిరాజ్ ర్యాంక్స్‌లో దూసుకుపోయాడు. కెన్నింగ్టన్ ఓవల్ టెస్ట్‌లో తొమ్మిది వికెట్లు తీసిన మొహమ్మద్ సిరాజ్ అద్భుతమైన ప్రదర్శనతో అతను 12 స్థానాలు పైకి ఎగబాకాడు. 27వ ర్యాంక్ నుంచి, భారత పేసర్ ఇప్పుడు ప్రపంచంలో 15వ స్థానంలో ఉన్నాడు. %×జజ% టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అతని కెరీర్ అత్యుత్తమ స్థానం.రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారాడు. ఇప్పుడు అతను 14వ స్థానం నుంచి 17వ స్థానానికి తగ్గాడు. ప్రసిద్ధ్ కృష్ణ భారీ పురోగతి సాధించి 25 స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరుకున్నాడు. ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరూ ఆరు స్థానాలు దిగజారారు.

# ఆర్టీఐ-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు

**• భారత క్రికెట్ నియంత్రణ మండలికి భారీ ఊరట**




భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి భారీ ఊరట లభించింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు ఇచ్చింది. ఇటీవల బీసీసీఐని ప్రభుత్వ పరిధిలోకి తెస్తూ నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం దేశంలో గుర్తింపు పొందిన ఏ క్రీడా సంఘమైనా ప్రజలకు చెందినదేనని, తమ విధులు, అధికారాలు నిర్వహించే విషయంలో సమాచారా హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 పరిధిలోకి అది వస్తుందని అందులో పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ అభ్యంతరం తెలిపింది. ఇతర క్రీడా సంఘాల తరహాలో తాము ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం తీసుకోవడం లేదని, బోర్డు ఆర్టీఐ పరిధిలోకి తీసుకురావద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసింది. చివరకు బోర్డు ఆశించిన ప్రకారం వారికి ఊరట కలిగించేలా ప్రభుత్వం కొత్త బిల్లులో సవరణను జోడించింది. సవరించిన బిల్లు ప్రకారం ప్రభుత్వం నుంచి నిధులు, సాయం పొందే క్రీడా సంఘాలు మాత్రమే ఆర్టీఐ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసింది. తాజా సవరణతో ఆర్టీఐ ద్వారా బీసీసీఐని ప్రశ్నించే అధికారం సామన్య ప్రజలకు లేకుండా పోయింది. ‘తాజా స్పోర్ట్స్ బిల్లులో బీసీసీఐ అంశం ఒక సమస్యగా కనిపించింది. ఆర్థిక సహకారం తీసుకోవడం లేదనే కారణం చూపించి ఈ బిల్లు ఆమోదం పొందకుండా పార్లమెంట్‌లో అడ్డుకునే అవకాశం ఉండేది. లేదా ఇదే కారణంతో బీసీసీఐ కోర్టుకెక్కేది కూడా. అందుకే సవరణ చేయాల్సి వచ్చింది.’అని కేంద్ర క్రీడా శాఖ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఆర్టీఐ నుంచి మినహాయింపు లభించినా.. కొన్ని ఇతర నిబంధనలు బీసీసీఐని ప్రభుత్వం ప్రశ్నించేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా మారితే బీసీసీఐ కూడా వెంటనే జాతీయ క్రీడా సమాఖ్యగా కొత్త రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. 2028 నుంచి క్రికెట్ కూడా ఒలింపిక్ క్రీడగా మారనుండటం దీనికి ఒక కారణం.కొత్త బిల్లు ప్రకారం నిధులు పొందకపోయినా.. వ్యవస్థ నడిచేందుకు ఇతర రూపాల్లో సహాయ సహకారాలు తీసుకుంటుంది కాబట్టి జవాబుదారీతనం ఉండాల్సిందే. బీసీసీఐ నేషనల్ స్పోర్ట్స్ ట్రెబ్యునల్ పరిధిలోకి రావడం వల్ల వివాదాలు ఏర్పడితే ఎన్ఎస్‌టీ పరిష్కరిస్తుంది. ట్రెబ్యునల్ తీర్పులను సుప్రీం కోర్టులో మాత్రమే సవాల్ చేయాల్సి ఉంటుంది.



# టీమిండియాకు అదృష్టంగా మారిన ధృవ్ జురెల్

యువ జట్టుతో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా సిరీస్‌ను గెలవలేకపోయింది. కానీ వారి స్వంత గడ్డపై 2 మ్యాచ్‌ల్లో ఇంగ్లీష్ జట్టును ఓడించగలిగింది. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత జట్టు ఇంగ్లాండ్‌పై అద్భుతమైన ప్రదర్శన చేసింది. సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఓ ప్లేయర్‌కు ఆడే అవకాశం లభించడం టీమిండియా అదృష్టమని మరోసారి నిరూపితమైంది. టీమిండియా యొక్క ఆ అదృష్ట ఆటగాడి పేరు ధృవ్ జురెల్. తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో టీమిండియాలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న ధృవ్, టీమ్‌కే అదృష్టవంతుడిగా మారుతున్నాడు. జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఆశ్చర్యకరంగా.. భారత్ ఈ మ్యాచ్‌లన్నింటినీ గెలుచుకుంది. అంటే, ధ్రువ్ జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇంకా ఒక్క ఓటమి కూడా చవిచూడలేదు. నిజానికి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లను గెలిచిన రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఆల్డిన్ బాప్టిస్ట్ పేరు మీద ఉంది. బాప్టిస్ట్ తన టెస్ట్ కెరీర్‌లో వరుసగా 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే అన్నింటిలో టీమ్ గెలిపొందింది. అతను తన కెరీర్ చివరి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ యువ వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ కెరీర్‌లో అరంగ్రేటం చేశాడు.



# శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

## హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్ గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎలాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.



# సినీ కార్మికుల సమ్మె.. చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు.

నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుతుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హీరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు.



ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

## • నటించాలనుకునే యువతకు ఛాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గొనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.

# అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట




టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు-కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు-కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు- హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ- డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, వీఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ వీఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

# మణిరత్నం మరో లవ్‌స్టోరీ



## యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ

ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ- రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎలాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.